# ✦ అక్టోబర్ 14 నుంచి డిజిటల్ తరగతులు

*Hyderabad* : రాష్ట్రంలో 1,000 ప్రభుత్వ పాఠశాలల్లో అక్టోబర్ 14న డిజిటల్ తరగతులు, కంప్యూటర్ విద్యను అమల్లోకి తేవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి అధ్యక్షతన మంగళవారం జరిగిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. తరవాత దశలవారీగా మరో 5 వేల పాఠశాలలకు దీన్ని విస్తరిస్తారు.